



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 8 జూన్ 2025 పేజీలు 8


# ఉల్లాసభరితంగా సీ కయాకింగ్ పోటీలు




- సముద్ర అలలపై పోటీపడుతున్న క్రీడాకారులు
- పోటీలను ఆసక్తిగా వీక్షిస్తున్న పర్యాటకులు
- తొలిసారిగా ఏపీలో జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలు
- మంగినపూడి బీచ్ వేదికగా మూడు రోజులుగా సాగుతున్న పోటీలు
- పోటీలపై ఆసక్తి చూపుతున్న చిన్నారులు

2 లో

రాజకీయాలలో విశ్వసనీయత ఎంత ముఖ్యమో...

## జవాబుదారీతనం అంతే అవసరం



ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా, డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారిస్తాం

లక్ష ప్రాంతాలలో 2 కోట్లకు పైగా భాగస్వాములతో యోగాంధ్ర కార్యక్రమంతో ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు

కూటమి ప్రభుత్వం 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

2






## యోగాభ్యాసంతో మానసిక వికాసం

- ప్రతిఒక్కరూ యోగాంధ్రను సద్వినియోగం చేసుకోవాలి
- యోగాసనాలను ఆచరిస్తూ ఆరోగ్య ఆంధ్రలో భాగస్వాములుకావాలి
- ఈ నెల 8న హరిత బెరం పార్కులో ప్రత్యేక యోగాసనాల కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 7 మేజర్ న్యూస్ :** భారతీయ వారసత్వ సంపద అయిన యోగాభ్యాసంతో మానసిక వికాసం సొంతమవుతుందని.. ప్రతిఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో పాల్గొని యోగాసనాల సాధనను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ సరళ యోగాను రోజూ ఆచరిస్తూ జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చని.. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. మిగతా 2లో...

# ఉల్లాసభరితంగా సీ కయాకింగ్ పోటీలు

## సముద్ర అలలపై పోటీపడుతున్న క్రీడాకారులు

**పోటీలను ఆసక్తిగా వీక్షిస్తున్న పర్యాటకులు**

**తొలిసారిగా ఏపీలో జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలు**

**మంగినపూడి బీచ్ వేదికగా మూడు రోజులుగా సాగుతున్న పోటీలు**

**పోటీలపై ఆసక్తి చూపుతున్న చిన్నారులు**



కెనాయింగ్ అండ్ కయాకింగ్ పై చిన్నారుల ఆసక్తి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మసులా బీచ్ ఫెస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న కెనాయింగ్ అండ్ కయాకింగ్ సముద్రపు అలల మధ్య ఎంతో ఉల్లాసభరితంగా జరుగుతుంది. పోటీలను తిలకించేందుకు వీక్షకులు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో సముద్ర తీరానికి చేరుకొని ఆనందిస్తున్నారు. మొదటిసారి మచిలీపట్నం సముద్ర తీరంలో ఈ పోటీలు జరుగుతుండడంతో చూసేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. వీక్షకులతో బీచ్ సందడిగా మారింది. మసులా బీచ్ ఫెస్ట్-2025లో భాగంగా 3వ జాతీయ స్థాయి సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ జరుగుతోంది. కెనాయింగ్ అండ్ కయాకింగ్, కానోయిా స్లాలోమ్, కానో పోలో, డ్రాగన్ బోట్, సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఇండియాలో మూడోసారి, ఆంధ్రప్రదేశ్ లో మొదటి సారి జాతీయ స్థాయిలో సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మిక్స్‌డ్, మాస్టర్స్ విభాగాల్లో 200, 500, 2000, 5000 మీటర్ల విభాగంలో పోటీలు జరిగాయి.

కెనాయింగ్ అండ్ కయాకింగ్ లో శిక్షణ పొందేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సబ్ జూనియర్ విభాగంలో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడంతో తల్లిదండ్రులతో పాటు చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారు. జలక్రీడ కావడంతో చిన్నారులు అలల మధ్య పడవ పోటీలను ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కెనాయింగ్ అండ్ కయాకింగ్ అత్యంత ఆదరణ పొందుతుంది. రాష్ట్రంలో ఈ క్రీడా దినదినాభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం విశాఖపట్నంలో శిక్షణనిస్తున్నారు.

క్రీడాకారులకు అభినందనలు తెలిపిన, మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, శాప్ ఛైర్మన్ రవి నాయుడు శనివారం బీచ్లో జరుగుతున్న జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, ఆహ్వానపు వాలీబాల్, జాతీయ స్థాయి సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలను పర్యవేక్షించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

# రాజకీయాలలో విశ్వసనీయత ఎంత ముఖ్యమో... జవాబుదారీతనం అంతే అవసరం

**విజయవాడ బ్యూరో, జూన్ 7 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శనివారం విజయవాడ లోని ఓ హోటల్లో మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు, ప్రగతికి కారణమైనటువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబుదారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగలిగామని, తద్వారా ప్రజలకి అందుతున్న నాణ్యమైన సేవలు మౌలిక సదుపాయాల కల్పన, డయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవహరించడం వంటి అంశాలే దీనికి ప్రమాణం అన్నారు.

అంతే కాకుండా 2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు.

గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో




కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు. రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబోతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్యాన్సర్, గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు. సమావేశంలో భాగంగా సంవత్సర కాలం పాటు వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషి వలన వచ్చిన మార్పులను మంత్రి సత్యకుమార్ యాదవ్ నివేదిక వెల్లడించడం జరిగింది. **అందులోని ముఖ్యంశాలు:**

1) ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది హాజరు 2023-24లో నమోదైన దానికంటే గతేడాదిలో 7.42 శాతం నుండి 14.20 శాతానికి పెరిగింది.

2) సిబ్బంది హాజరు మెరుగవడంతో ఓపీ సేవలు 8 శాతం, ఐపి సేవలు 17.61 శాతం మేరకు పెరుగుదల.

3) రోగ నిర్ధారణ పరీక్షల్లో 7.20 శాతం వృద్ధి నమోదు.

4) ఈ మార్పుల కారణంగా ప్రభుత్వాసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం భారీగా పెరిగినట్లు ఐవిఆర్‌యస్ సర్వేల్లో వెల్లడైంది.

5) ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది కొరతను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం 8,619 నియామకాల్ని చేపట్టి 2,362 వైద్యుల్ని, 209 ఇతర సిబ్బందిని ఇప్పటికే నియమించింది

6) ఎన్సీడీ 3.0 సర్వేలో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్ల వయసుకు మించి ఉన్న 4.1 కోటి జనాభాలో 2.71 కోట్ల మందికి నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కు సంబంధించి స్క్రీనింగ్ చేయడం జరిగింది.

7) రాష్ట్రంలోని 69 లక్షల మంది స్కూలు విద్యార్థుల్లో 58 లక్షల మందికి వివిధ లోపాల్ని గురించి సర్వే చేశారు.

8) గుండె పోటు వచ్చిన వారికి అత్యంత కీలకమైన మొదటి గంటలో టెనెక్టిప్లేస్ అనే ఇంజక్షన్ ఇచ్చి స్టెమీ ప్రోగ్రాం కింద 2,650 మంది విలువైన ప్రాణాల్ని రక్షించడం జరిగింది.

గత ప్రభుత్వ పాలన వలన ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, వారి వైఖరి హామీలు గాంబీర్యం...అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు చేసి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు-నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సూచనల మేరకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాల్లో 2 కోట్ల పైగా భాగస్వాములతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు, రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు, నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టం చేసే విషయంపై దృష్టి సారిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు

ఈ సమావేశానికి వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమీషనర్ డాక్టర్ జి.వీరపాండియన్, ఇతర అధికారులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# మహిళలను కించపరిచిన వైనంపై వైయస్ జగన్, భారతీరెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలి



పామర్రు జూన్ 7 మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేసినందుకు బాధ్యత వహిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతి రెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. శనివారం పామర్రు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుమహిళ అధికార ప్రతినిధి మైనేని ఇందిర మాట్లాడుతూ ప్రజా రాజధాని అయిన అమరావతిపై ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి విషం చిమ్మారని, ప్రస్తుతం అమరావతి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ విధమైన దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. సాక్షి ఛానల్ లో డిబేట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో రాజధాని ప్రాంత మహిళలను కించపరచడం రాష్ట్రంలోని మహిళలందరినీ కించపరచడమేనన్నారు. అంతేకాక రాష్ట్ర రాజధాని అయిన అమరావతి ప్రాంతాన్ని ఆ విధంగా ప్రస్తావించడం రాష్ట్ర ప్రజలందరినీ అవమానించినట్లేనని ఆమె పేర్కొన్నారు. మహిళల శీలహననం చేయించినందుకు, ప్రముఖ బౌద్ధక్షేత్రమైన అమరావతిపై మాటల దాడి చేయించి, దిగజారుడురాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి అని, ప్రముఖ బౌద్ధ క్షేత్రం అయిన అమరావతిని ఆ విధంగా కించపరిచి మాట్లాడడం క్షమించరాని నేరమని పేర్కొన్నారు. శాతవాహనుల రాజధానిగా ఉన్న అమరావతిలో ప్రస్తుతం బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధిక శాతం లో నివసిస్తున్నారని వారు చేసిన వ్యాఖ్యలు పేద వర్గాల ప్రజలపై చేసిన దాడిగా ఆమె అభివర్ణించారు. గత ఐదు సంవత్సరాల పాలనలో చేసిన అవినీతి అక్రమాలపై నిజాలు వెలుగు చూసి పలువురు నాయకులు, అధికారులు జైలుకు వెళుతున్న తరుణంలో ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టారని ఆమె ఆరోపించారు. సాక్షి డిబేట్ లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు, కిరాయి వ్యక్తులు మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలు చేశారని, ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద చిందించిన విషంగా ఆమె పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల పాలన చూసి ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా మార్పు రాలేదని, తిరిగి ఇదే పందాను కొనసాగిస్తే రానున్న కాలంలో ఆ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. డిబేట్లో పాల్గొన్న వ్యక్తులు, మాట్లాడిన వారు, డిబేట్ నిర్వహించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ మేరకు తాము రాష్ట్ర డిజిపి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. స్వార్థ రాజకీయాల కోసం ఇటువంటి నీచపు పనులు చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని, ఆ పార్టీ నాయకుల వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఇందిర కోరారు. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి గుత్తికొండ పద్మ, మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యురాలు చలసాని శ్రీ దివ్య, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యురాలు ఆరుమళ్ళ అనితారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు చాట్ల పున్నమ్మ, జువ్వనపూడి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు

### 22 ఆవు దూడలు పెదముత్తేవి గోశాలకు తరలింపు



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు పోలీసులకు అందిన సమాచారం మేరకు వడ్లమన్నాడు గ్రామ శివారులో అక్రమంగా 22 మగ ఆవు దూడలను నిల్వ ఉంచి, తరలించడానికి సిద్ధంగా వున్న వారిపై గో సంరక్షణ చట్టం కింద కేసు నమోదు పరచి గోవులను సంరక్షణ నిమిత్తం పెదముత్తేవి గోశాలకు తరలించడం జరిగిందని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ తెలిపారు.



## వైసీపీ మండల నూతన కమిటీ నియామకం



పమిడిముక్కల జూన్ 7 మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పమిడిముక్కల నూతన కమిటీ ని ప్రకటించారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా బొల్లా సాంబశివరావు, పాతూరి చంద్రపాల్, ప్రధాన కార్యదర్శులుగా గోర్కిపూడి బుజ్జి, కోడెబోయిన కోటేశ్వరరావు, సయ్యద్ హిదయతుల్లా, కనుమూరు వెంకటేశ్వరరావు లతో పాటు 25 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, స్థానిక మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆశీస్సులతో పార్టీ అధిష్టానం తమకు పదవులు కేటాయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో పార్టీని పటిష్టపరిచి కైలే అనిల్ కుమార్ మరోసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు కృషి చేయాలని వారు నూతన కమిటీ సభ్యులను కోరారు.









## ఎస్సీ ఎస్టీ ల హక్కులకు భంగం కలుగకుండా చూడాలి

### డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు సుబ్బయ్య

పామర్రు జూన్ 7 మేజర్ న్యూస్: పామర్రులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక సమావేశం జిల్లా అధ్యక్షులు ముదునూరి శివకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గరికిముక్కు సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల హక్కుల కోసం సంక్షేమ వేదిక చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం కలిగిన వెంటనే సంక్షేమ వేదిక నాయకులు స్పందించి దానిపై సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటుకుల జాషువ, ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక చేస్తున్న కార్యక్రమాల గురించి కృష్ణాజిల్లా టీం సభ్యులకు వివరించారు. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సుబ్బయ్య డా.అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ సభ్యులుగా నియమితులైన సందర్భముగా కృష్ణాజిల్లా కమిటీ తరపున గరికముక్కు సుబ్బయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఏపీఎస్ఆర్టీసీ జనరల్ సెక్రటరీ ఎ.వి.రాజు, జమీగొల్వేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి.వరప్రసాద్ బాబు, కృష్ణాజిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లా సింహాచలం మృతి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను..



మచిలీపట్నం మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ శాసన సభ్యులు కీర్తిశేషులు పల్లా సింహాచలం గ 93 సంవత్సరాలు అకాల మరణవార్త తెలుసుకొని తీవ్రంగా విచారిస్తున్నాను. వారు ఒక నిబద్ధత గల ప్రజాప్రతినిధిగా, ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన గొప్ప నాయకుడిగా చిరస్మరణీయులు. ఆయన సేవల్ని తలచుకుంటూ తెలుగు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. ఈ విషాద సమయంలో పల్లా శ్రీనివాస రావు కుటుంబానికి, బంధువులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.అని ఆర్టీసీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు.

## దివి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : అవనిగడ్డలో దివి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఇప్పటివరకు దివి వాకర్స్ అసోసియేషన్కి అధ్యక్షులుగా న్యాయవాది తిమ్మన సుబ్బారావు కొనసాగుతున్నారు. కాగా ఎంఈఓ టి రామదాసు పూర్వ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో శనివారం ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది పర్చూరి రాఘవేంద్ర రావు, ప్రధాన కార్యదర్శిగా కొండవీటి మురళి, ట్రెజరర్ గా వడ్డమూడి నాగ వెంకట శశి కుమార్, ఉపాధ్యక్షులుగా కొల్లాయిగుంట రాఘవులు ను ఎన్నుకోగా ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గరికపాటి వెంకటేశ్వరరావు, గునుగుల మాల్యాద్రి,కోట యూరిగిగా రిన్, ఎన్ ఎన్ స్వామి, కాకర్ల సుబ్బారావు, బచ్చు సీతా రామాంజనేయులు, కోడూరు శ్రీనివాసరావు, కొండవీటి మాధవిల తో పాటు గౌరవ అధ్యక్షులుగా ఆర్ రాఘవరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని వాకర్స్ సభ్యులు అభినందించారు..

## కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులను వెంటనే అరెస్ట్ చేయాలి



నందిగామ, జూన్ 7, మేజర్ న్యూస్: టీవీ చానెల్లో యాంకర్గా కొమ్మినేని శ్రీనివాస రావు, విశ్లేషకులుగా కృష్ణంరాజు ప్రజా రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా వ్యాఖ్యలు చేయటం క్షమించరాని నేరమని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే స్పందించివారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ సంఘ ఉపాధ్యక్షులు వీరంకి వీరస్వామి కోరారు.రాజధానిపై ఇప్పటివరకు వైకాపా నాయకులు చేసిన అశుద్దపు ప్రచారాలకు ఇది పరాకాష్ట అన్నారు.పురాణాల్లో దేవతల రాజధాని అమరావతి అని, ఆంధ్రప్రదేశ్ లో రైతుల భాగస్వామ్యం కలిగిన ప్రజా రాజధాని కూడా అలాంటిదే అనే మాటలను సహించలేక, నోటి కొచ్చినట్లు దూషణలు చేయటం పాత్రికేయ వృత్తికే కళంకం అని వీరాస్వామిన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఒక ప్రాంతాన్ని వేశ్యల ప్రాంతంగా మాట్లాడటం, పైశాచిక ఆనందానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి వారిని రాష్ట్ర బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎక్కిరించిందన్న సామెతలా ఇలాంటి వ్యాఖ్యలు ప్రభుత్వ పనితీరును సవాల్ చేస్తాయని వీరాస్వామిన్ పేర్కొన్నారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజుపై చర్యలు తీసుకోవాలని వీరాస్వామిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతికి సంతాపం

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి పట్ల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ప్రగాఢ సంతాపం తెలిపారు. శనివారం స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 1994లో నాటి విశాఖపట్నం–2 ఎమ్మెల్యేగా గెలిచి సేవ చేశారన్నారు. సింహాచలం మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఎస్జీటిల వెబ్ కౌన్సిలింగ్ పై ఉపాధ్యాయుల నిరసన



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూన్ 7 : మండల పరిషత్ కార్యాలయంలో ఎస్జిటి బదిలీలు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ మండల ఐక్య ఉపాధ్యాయ సంఘాల వేదిక ఆధ్వర్యంలో ఐక్య వేదిక తరపున బాయకాట్ చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ ఇప్పుడు ఎంయిఒలు ద్వారా టీచర్లను వెబ్ ఆప్షన్స్ పెట్టాలని ఒత్తిడి చేయటం తగదని పైగా మండల కేంద్రాల్లో కంప్యూటర్లు పెట్టి టీచర్లను పిలిచి వెబ్ ఆప్షన్స్ పెట్టడాన్ని నిరసించారు. ఆదివారం డిఇఒ కార్యాలయం ముట్టడికి జిల్లా ఐక్య సంఘాల వేదిక పిలుపునిచ్చిందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి,అధ్యక్షులు యం ఆరోగ్యం, ప్రధాన కార్యదర్శి పి. హరి శ్రీనివాస్, ఏపిటిఎఫ్ నాయకులు డి శ్రీనివాసరావు, మండలం లోని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మహిళ లోకానికి వై.ఎస్.భారతి రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి



**విజయవాడ మేజర్ న్యూస్ :** అమరావతి వేశ్యల రాజధాని అయితే తాడేపల్లి ప్యాలెస్ లో నివాసం వుంటున్న జగన్ రెడ్డి భార్య భారతి రెడ్డి ఏమవుతారు. అమరావతి రాజధాని పై విషం చిమ్మేందుకు బ్లూ మీడియాలో రాజధాని మహిళలను అవమాపరిచే విధంగా ప్రసారం చేయటం దారుణం. ఒక మహిళగా భారతీ రెడ్డి తక్షణం స్పందించి ఈ వ్యాఖ్యలను ఖండించటంతో పాటు బ్లూ మీడియా అధినేతగా బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి డిమాండ్ చేశారు. బ్లూ మీడియాలో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించే డిబెట్ లో ఎనలిస్ట్ వి.వి.ఆర్ కృష్ణంరాజు అమరావతి దేవతల రాజధాని అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై రాజధాని ప్రాంతం మహిళలనే కాదు మహిళా లోకాన్ని కించపరిచే విధంగా అమరావతి వేశ్యల రాజధాని అంటూ దిగజార్చి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఆధ్వర్యంలో శనివారం గురునానక్ కాలనీలోని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగు మహిళలపై బ్లూ మీడియా తో పాటు జగన్, కొమ్మినేని, కృష్ణంరాజు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. బ్లూ మీడియా ఎమ్.డి భారతి రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ అమరావతి రైతులు తరతరాలుగా వాళ్లకి వారసత్వంగా వచ్చిన పొలాలను, స్థలాలను రాజధాని నిర్మాణం కోసం ఇవ్వటం జరిగిందన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో మూడు రాజధానులు వద్దు అమరావతి రాజధానిగా వుండాలన్నందుకు అమరావతి మహిళలపై లాఠీ లతో కొట్టించి, అవమానపరిచే విధంగా దూషించి కన్నీళ్లు పెట్టించాడన్నారు.. అధికారంలో కోల్పోయి ప్రతిపక్ష హోదా కూడా దక్కని జగన్ అక్కసు తో..ద్వేషంతో, తన బ్లూ మీడియాతో కలిసి అమరావతి రాజధాని పై విషం చిమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. చివరికి అమరావతి వేశ్యల రాజధాని అంటూ బ్లూ మీడియా లో తన ఎనలిస్ట్ లో వ్యాఖ్యలు చేయించే స్థాయికి జగన్ దిగజారిపోడన్నారు. రాజధాని మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మినిస్టర్ వంగలపూడి అనిత. ఎపి మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ సుమోటాగా స్వీకరించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అలాగే అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేసిన కృష్ణం రాజుతో పాటు డిబెట్ నిర్వహించిన కొమ్మినేని పై ప్రసారం చేసిన సాక్షి మీడియా తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు మహిళలను కించపరిచే విధంగా కృష్ణంరాజు మాట్లాడుతుంటే వారించకపోవటం విచారకరమన్నారు. మహిళలను కించపరిచే ఆ వ్యాఖ్యలను బ్లూ మీడియా నిలిపివేయకుండాప్రసారం చేయటం మరింత దారుణమంటూ మండిపడ్డారు. జర్నలిస్టులు నైతిక విలువ పాటించటంతో పాటు మహిళలను గౌరవిస్తారు. మహిళలకు గౌరవం ఇవ్వటం తెలియని కృష్ణంరాజు లాంటి జర్నలిస్ట్ ను చూడటం ఇదే మొదటి సారి అన్నారు.జగన్ రెడ్డి తో పాటు బ్లూ మీడియాలో వ్యాఖ్యలు చేసిన వారు అమరావతి రాజధాని ప్రాంతంలో తాడేపల్లి ప్యాలెస్ లో జగన్ రెడ్డి భార్య భారతి రెడ్డి వుంటున్నారనే సంగతి ఎలా మర్చిపోయారంటూ ప్రశ్నించారు. ప్రశాంత మైన వాతావరణంలో చురుగ్గా రాజధాని నిర్మాణ పనులు జరుగుతుంటే అలజడి సృష్టించేందుకు జగన్‌తో బ్లూ మీడియా ప్రయత్నిస్తోంది. అందుకే రాష్ట్రంలో 11 సీట్లు కూడా వైసిపికి ఎందుకు ఇచ్చామని ఆ పార్టీకి వేసిన మహిళలందరూ కూడా సిగ్గు పడుతున్నారన్నారు. అనంతరం రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా మాట్లాడుతూ జగన్ బ్లూ మీడియాలో మహిళలను కించపరిచే మాటలు వినిపిస్తాయి... అభివృద్ధి అనే మాట వినిపించదన్నారు. రాజధాని మహిళలనే కాదు... రాష్ట్రంలోని మహిళాలోకమంతటిని అవమానపర్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. అలాంటి వ్యాఖ్యలను బ్లూ మీడియా ఎం.డి.గా, తాడేపల్లిలో నివాసం వుంటున్న నివాసిగా భారతిరెడ్డి తక్షణం ఖండించాలి..కానీ మహిళగా ఆమె స్పందించకపోవటం శోచనీయమన్నారు. ఇటీవల టీడీపీ కార్యకర్త పొరపాటున నోరుజారినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారని తెలిపారు.

మహిళలకు తెలుగుదేశం పార్టీ కి మహిళలకు గౌరవం ఎలా ఇవ్వాలో తెలుసు..తల్లి, చెల్లిని గౌరవించటం తెలియని జగన్ కి, ఆయన బ్లూ మీడియాకి తెలియందన్నారు. మంత్రి నారా లోకేష్ ఈ విషయంపై ఉద్రేకంగా మాట్లాడొద్దని అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని సూచించారన్నారు.. మహిళలను ఎలా గౌరవించాలో తెలియని జగన్ మంత్రి నారా లోకేష్ దగ్గరికి వచ్చి మహిళలను ఎలా గౌరవించాలో పాఠాలు నేర్చుకోవాలన్నారు. బ్లూ మీడియా తో పాటు కొమ్మినేని, కృష్ణంరాజు, భారతి రెడ్డిలపై పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్ర మహిళలందరూ తలదించుకునే పరిస్థితి కల్పించిన వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోం మినిస్టర్ అనిత, మంత్రి నారా లోకేష్, మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి మాదాల రాజ్యలక్ష్మి, తూర్పు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నాగమణి, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, చెరుకూరి మాధవి, వీరపనేని అరుణ, లక్ష్మి, సౌజన్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ ప్రార్థనలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక ఏడవ వార్డులోని జమియా మసీదులో శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి గురువు అయిన ఎండి షాహిదా, అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ షేక్ బావ వలి పాల్గొని బక్రీద్ విశిష్టతను వివరించారు. ప్రార్థనల అనంతరం పరస్పర ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. త్యాగానికి భక్తికి బక్రీద్ ప్రతిరూపమని మత గురువులు తెలియజేశారు ప్రతి ఒక్కరూ తమ తమ శక్తి కొలది నిరుపేదలకు దానం చేస్తూ మెలగాలి అన్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు గ్రామంలోని మసీదుల వద్ద నుంచీ అల్లాహు అక్బర్ నినాదాలు చేస్తూ ర్యాలీగా ఈ మైదానానికి చేరుకున్నారు. ఖురాన్ గురువు సమక్షంలో ఈద్ ఉల్ అజా పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక నమాజులు చేశారు. ప్రపంచ శాంతి, పేదరిక నిర్మూలన కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్మశానవాటికలో తమ పూర్వీకుల సమాధులకు పుష్పాలంకరణ చేసి నివాళులు అర్పించారు.

## ఈద్గాలో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



**నందిగామ, జూన్ 7, మేజర్ న్యూస్:** పట్టణం ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు ముస్లిం సోదరులు నిర్వహించారు.భక్తి విశ్వాసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నందిగామ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మత గురువు మహమ్మద్ సాదిక్ ఆలం రజ్వి బక్రీద్ పండగ సందర్భంగా నమాజును చదివించి సందేశాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా మత గురువు బక్రీద్ పండగను ఉద్దేశించి మాట్లాడుతూ దైవం మానవుని దయ, త్యాగ గుణాల గురించి కఠినమైన పరీక్షలు పెడతారని, అందులో నెగ్గిన వారికి మంచి జీవితం ప్రసాదిస్తారని తెలిపారు. వారినే మానవ లోకానికి ఆదర్శంగా నిలుపుతారన్నారు. భక్తులు అల్లాహ్ మార్గాన్ని అనుసరించాలన్నారు. మనిషిలోని చెడు గుణాలను కూడా వదిలి వేయాలని తెలిపారు. త్యాగానికి ప్రతీకగా ప్రవక్త హజరత్ ఇబ్రహీం అల్లాహ్ ఆదేశాన్ని పాటించిన సంఘటన గురించి వివరించారు. అలాగే మనుషుల్లో త్యాగ గుణం పెరగాలన్నారు. సాటి మనుషులతో పరస్పరం సహకరించుకుంటూ ఉన్నప్పుడే ప్రశాంత జీవనం, ప్రపంచ శాంతి సాధ్యమవుతాయన్నారు.ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## త్యాగం సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశం

### జామియా మసీద్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ అజాద్

**పెనుగంచిప్రోలు, జూన్ 7, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లోని జామియా మసీదులో బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో పెనుగంచిప్రోలు మండల ముస్లిం సోదరులు ఘనంగా ప్రార్థనలు నిర్వహించినారు. నూతన కమిటీని మత పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మసీదు ప్రెసిడెంటు గా మహమ్మద్ ఆజాద్,వైస్ ప్రెసిడెంట్ మీరా మొహిద్దిన్, సెక్రటరీ షేక్అక్బర్, కమిటీ సభ్యులు గా మస్తాన్ వలి, మొహిద్దిన్ గౌస్,హుసేనని, ఈ సభ్యులను ఏకగ్రీ వంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్‌గా ఎన్నికయిన షేక్ మహమ్మద్ అజాద్ మాట్లాడుతూ ముస్లిమ్ సోదర సోదరీ మణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగం, సహనం,బక్రీద్ పండుగ ఇచ్చే సందేశం అన్నారు, వ్యక్తి గత స్వా ర్థ న్ని వీడి త్యాగాలకు సిద్ద పడినప్పుడే సమాజ హితం సాధ్యపడుతుందని తెలిపారు, ఈ బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు షేక్ రహీం, షేక్అల్లభక్షు, షేక్ మస్తాన్ వలీ, షేక్ అలి, తదితరులు పాల్గొని ప్రత్యేక పార్థనలు జరిపారు.

# త్యాగం కరుణ సహనానికి ప్రతీక బక్రీద్

**ఘంటసాల, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ ముస్లిం జమాతు మండల కేంద్రమైన ఘంటసాల చిన్న మస్జిద్ ఆధ్వర్యంలో ముస్లింలు బక్రీద్ యొక్క పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ముస్లింలందరూ మసీదుకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పర్వదినం ఉద్దేశాన్ని ముస్లిం మత గురువు మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ పండుగ త్యాగం కరుణ సహనానికి ప్రతీక ఈ బక్రీద్ అని ఈ బక్రీద్ను హజ్రత్ ఇబ్రహీం, హజ్రత్ ఇస్మాయిల్ల త్యాగానికి ప్రతీకగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ ముస్లిం వారిరువురూ చూపిన మార్గంలో నడుస్తూ అల్లా యొక్క ప్రసన్నతను పొందేందుకు కృషి చేయాలని కోరారు. " జమాత్ యొక్క జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసింసాబ్, యువజన



విభాగ కార్యదర్శి షేక్ జాఫర్, షేక్ కమురుద్దీన్, షేక్ మునాఫ్, ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

# మంగినపూడి బీచ్‌ను పర్యాటకంతో పాటు వివిధ క్రీడల నిర్వహణ ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..

## రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగినపూడి బీచ్ ను పర్యాటకంతో పాటు వివిధ క్రీడల నిర్వహణ ప్రాంతంగాను తీర్చిదిద్దేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో రాష్ట్ర మంత్రివర్యులు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు,జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ లతో కలిసి అర్జున అవార్డు గ్రహీతలు వివిధ క్రీడాకారుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ప్రదీప్ దృశ్య శ్రవణ ప్రదర్శన ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదికను మంత్రికి వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ మసుల ఉత్సవాలు మూడవరోజు కార్యక్రమాలు చాలా అద్భుతంగా జరుగుతున్నాయన్నారు. కయాకింగ్ జల క్రీడలు బీచ్ వాలీబాల్ బీచ్ కబడ్డీ పోటీలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయన్నారు. కబడ్డీ వాలీబాల్ కయాకింగ్ వంటి క్రీడల్లో అర్జున అవార్డు గ్రహీతలు, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందిన క్రీడాకారులు క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. మంగినపూడి బీచ్ ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు వారి సలహాలు అభిప్రాయాలను తీసుకొని ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు. బీచ్ ఉత్సవాల్లో భాగంగా వేసవి శిబిరాలు, డ్రాగన్ బోట్స్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద జల క్రీడల అకాడమీ నెలకొల్పి శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సముద్రంలో పర్యాటకులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు చేపల రకాల పై పరిశోధన చేసి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయనున్నామన్నారు. సేవింగ్ క్లబ్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. చెన్నై బీచ్ లో వాచ్ టవర్లు ఏర్పాటు చేసి స్నానమాచారించే పర్యాటకులకు సురక్షితమైన భద్రత డ్రోన్ వ్యవస్థ ఏర్పాటుకు అధ్యయనం చేస్తున్నారని అక్కడ నెలకొల్పిన తర్వాత అదే తరహాలో మంగినపూడి బీచ్ లో కూడా రెండు కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతినిధులు రెండు మూడు రోజులు ఇక్కడే ఉండి ఇందుకు సంబంధించిన ప్రాజెక్టు నివేదికను తయారు చేస్తున్నారన్నారు. మంగినపూడి బీచ్ ను క్రీడలకు అనుకూలంగా మలిచేందుకు ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ మచిలీపట్నం ను అన్ని విధాల అభివృద్ధి చేసే ఉద్దేశంతో మంత్రి కొలు రవీంద్ర 2014-19 లో కొన్ని కార్యక్రమాలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. మంగినపూడి బీచ్ ను అభివృద్ధి పరచి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంతగానో కృషి చేస్తున్నారని,మచిలీపట్నంను క్రీడల కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలని సంకల్పించామన్నారు. బీచ్ కబడ్డీ వాలీబాల్ జల క్రీడల్లో మంచి ఆటగాళ్లను తయారు చేయాలని బీచ్ సంబంధించి ఉపాధి అవకాశాలు కల్పించాలనే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. తద్వారా యువతలో చెడు వ్యసనాలకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగానే మసుల బీచ్ ఉత్సవాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా సముద్రతీర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. కయాకింగ్ జల క్రీడల్లో పాల్గొనడానికి 20 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వచ్చారన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఛాంపియన్షిప్ నిర్వహిస్తున్న విధంగా ఊహించని విధంగా జన సందోహం కనపడిందన్నారు. ఈ ఉత్సవాలలో బ్రహ్మాండంగా సౌకర్యాలు కల్పించారని క్రీడాకారులు తో సహా ప్రజలందరూ అంటున్నారన్నారు.

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి కావలసిన స్థలాన్ని కేటాయించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం కబడ్డీలో అర్జున అవార్డు గ్రహీతలు నీత దాద్వే, మమతాపూరజీ, జస్విసింగ్, జల క్రీడల అర్జున అవార్డు గ్రహీత ప్రాచీ యాదవ్ తో పాటు కయా కింగ్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బి బలరాం నాయుడు,భారత కయా కింగ్ సంఘం ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ ప్రదీప్ నాయుడు,భారత ప్రభుత్వం వాణిజ్య మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దీపాలు ఠాకూర్, సే వెంచర్స్ బీచ్ గేమ్స్ ఆఫ్ ఇండియా సీఈవో యోగేష్ కుమార్, క్రీడా సంఘాల ప్రతినిధులు ఎస్ఆర్ శిల్ప, శభాష్టియన్, సిహెచ్ శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు,కబడ్డీ క్రీడాకారులు మంగళ్ దేశాయ్, ఎన్ ఏ రామారావు తదితరులను మంత్రి శాప్ చైర్మన్ జిల్లా కలెక్టర్ అభినందిస్తూ శాలువులతో ఘనంగా సత్కరించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, కయా కింగ్ కృష్ణా జిల్లా సంఘం అధ్యక్షులు డి సురేంద్రబాబు ఆంధ్ర కబడ్డీ సంఘం కార్యదర్శి శ్రీకాంత్ పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ చల్లపల్లిని సందర్శించిన ముక్త్యాల బృందం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ చల్లపల్లిలో స్ఫూర్తివంతంగా సాగుతున్న స్వచ్ఛ ఉద్యమాన్ని పరిశీలించేందుకు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాల గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పెద్దల బృందం 35 మంది శనివారం చల్లపల్లి వచ్చారు. కేసీపీ సీఎస్ఆర్ మేనేజర్ రాఘవేంద్రరావు ద్వారా స్వచ్ఛ చల్లపల్లి ఖ్యాతిని తెలుసుకున్న బృందం మేనేజర్ తో కలిసి చల్లపల్లి సందర్శించారు. 3495వ రోజు స్వచ్ఛ సేవలో పాల్గొని కార్యకర్తలతో కలిసి శ్రమదానం చేశారు. పదేళ్లు పూర్తిచేసుకున్న స్వచ్ఛ ఉద్యమ ప్రస్థానాన్ని స్వచ్ఛ చల్లపల్లి సారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముక్త్యాల సర్పంచ్ షేక్ ఉమర్, కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్లు, వార్డుసభ్యులు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్టు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాళం శివన్నారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రాతూరి ఉదయశంకర శాస్త్రాలు రూ. 5వేలు చొప్పున విరాళాన్ని ట్రస్టీ డిఆర్కే. ప్రసాద్కు అందచేశారు.



## వెంట్రప్రగడలో బక్రీద్ వేడుకలు

**పెదపారుపూడి జూన్ 7 మేజర్ న్యూస్ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, సర్దార్ బాబ్జి, కరీముల్లా, మస్తాన్, సమ్మద్, బికారి తదితరులు పాల్గొన్నారు.



## తీర గ్రామాలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తాగునీరు

**నాగాయలంక మేజర్ న్యూస్ :** ఎండలు విపరీతంగా మండుతున్న నేపథ్యంలో తీర గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో తాగునీరు అందించారు. శనివారం నాగాయలంక మండలం పాత ఉపకాలి, సంగమేశ్వరం గ్రామాల ప్రజలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటరు ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.


## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి 100 గ్రాముల మిశ్రమ ఎండి చెంబు బహుకరణ



**పెనుగంచిప్రోలు, జూన్ 7,మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి లింగగూడెం గ్రామ వాస్తవ్యులు మాదినేని నాగేష్ తండ్రి వెంకటనారాయణ వీరి కుటుంబ సభ్యులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి 100 గ్రాములు మిశ్రమ వెండి చెంబు సమర్పించినారు. వీరికి దేవస్థానం ఏ ఈ ఓ, టెంపుల్ ఇన్స్పెక్టర్ వారు వీరికి వేద పండితులచే వేద ఆశీర్వచనం, శ్రీ అమ్మవారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది. అని ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో కోవిడ్ నిబంధనలు ఎక్కడ...?

**పెనుగంచిప్రోలు,జూన్ 7, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే పేరెన్నిక గన్న దేవాలయాలలో ఎనిమిదవ స్థానంలో ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో కోవిడ్ నిబంధనలు ఎక్కడని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ యుద్ధ ప్రాతిపాదికన దేవాలయాలలో కోవిడ్ నిబంధన అమలు చేయాలని,అక్కడ బ్యానర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినప్పటికీని పెను గంచిప్రోలు ఆలయంలో కోవిడ్ నిబంధనలతో కూడిన బ్యానరు పెట్టడంలో అధికారులు అలసత్వం ఎందుకు ప్రదర్శిస్తున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. భక్తులు ప్రాణాలు వీరికి అవసరం లేదా. భక్తులు పట్ల వీరు ఎందుకు నిర్లక్ష్యంగా ఉంటున్నారని వాపోతున్నారు. దేవాలయములో అభివృద్ధి పేరిట ఉత్తరభాగాన సిసి రోడ్లు పగలకొడుతున్నారని అంటున్నారు. ఏ పనులు ప్రతిపాదనలు పాలకమండలి ఆలయ అధికారులు సమన్వయంతో ఆమోదం తెలిపారు. ఏ ఏ పనులు నూతనంగా అమలు చేస్తున్నారు. వాటి యొక్క ఖర్చుల వివరాలు డిసిప్లే బోర్లు ఏర్పాటు చేయాలి. అదే విధంగా మూడు కోట్ల రూపాయలతో మున్నేరు అవతల అమ్మ వారి సత్రం పాటలు పెట్టకుండా ఎందుకు వృధాగా ఉంటుంది. దీనిపై ఆలయ ఈవో పూర్తి వివరణ ఇవ్వాలి భక్తులు కోరుతున్నారు.


DIRECTOR OF PUBLIC HEALTH & FAMILY WELFARE
ANDHRA PRADESH

Health Department Advisory to Public :-

Wear Masks in High-Risk Areas

Get Tested If You Have Symptoms

If above symptoms observed visit nearby health facility for confirmation and treatment.

Director of Public Health & Family Welfare.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము



## చెస్ ఇన్ స్కూల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన చెవిటికల్లు గ్రామ వాసి చెన్నకేశవులు



**కంచికచర్ల జూన్ 7 మేజర్ న్యూస్ :** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కాట్స్ పైన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 3,4 తేదీల్లో చెస్ ఇన్ స్కూల్ సెమినార్ జరిగింది. దీని ద్వారా నూతన విద్యార్థులకు ప్రొఫెషనల్ కోచ్ లను తయారు చేసే చెస్ ఇన్ స్కూల్ పరీక్షలో కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన చెస్ కోచ్ గుజ్జర్లపూడి చెన్నకేశవులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఆయనను శుక్రవారం గుజరాత్ కు చెందిన ఇండియన్ చెస్ 11వ గ్రాండ్ మాస్టర్ అయిన తేజెస్ బక్రీ చెన్నకేశవులు ను ఘనంగా సన్మానించి, షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తేజెస్ బక్రీ మాట్లాడుతూ చెన్నకేశవులకు మంచి భవిష్యత్ ఉందని ఇలాంటి సన్మానాలు షీల్డ్ లు మరెన్నో అందుకోవాలని తన క్రింద విద్యార్థులకు చెస్ క్రీడలో ఏంతగానో సహాయ, సహకారాలు అందించాలని సూచించారు.

## మండల వైసీపీ ఉపాధ్యక్షులుగా నాంచారయ్య



**మొవ్వ (జూన్ 7) మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కసరత్తు ప్రారంభించారు. గ్రామ, మండల స్థాయి పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు అధిష్టానం అప్పగించింది. అందులో భాగంగానే మండల స్థాయి పార్టీ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ప్రకటించింది. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా కొ డమంచిలి నాంచారయ్య( భట్ల పెనుమర్రు) పుట్టి రామకృష్ణ (నిడుమోలు), ప్రధాన కార్యదర్శిగా చిన్నం. రత్నబాయి, కాటూరి శ్రీకాంత్, ఏనుగు మోహన్ రావు, కుక్కల హరీష్ లతో పాటు 21 మంది కార్యవర్గ సభ్యులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది.. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యక్షులుగా నియమించిన నాంచారయ్య మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని అన్నారు. నాకు ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకటరామయ్య, పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చల్లపల్లి రాజా వారసులు అంకినీడు ప్రసాద్ మృతికి ఎంపి సంతాపం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించిన చల్లపల్లి రాజా వారి వారసులు, విద్యావేత్త, దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడిన గొప్ప వ్యక్తి అంకినీడు ప్రసాద్ మృతి పట్ల మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సంతాపం తెలియచేశారు. 1967 నుండి 1972 వరకు అయన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులుగా సేవ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చల్లపల్లిలోని కళాశాల కరెస్పాండంట్ గా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో సేవ చేశారని అన్నారు. అవనిగడ్డ నియోజక వర్గంలోని ప్రముఖ దేవాలయాలు అయిన మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, పెద కళ్ళేపల్లి లోని శ్రీ దుర్గ నాగేశ్వర స్వామి ఆలయం, శ్రీకాకుళంలోని శ్రికాకులేశ్వర స్వామిఆలయాలకు ట్రస్టీ గా సేవలు అందించారని, కోయంబత్తూరు లో నివాసం ఉంటున్నప్పటికి,అప్పుడప్పుడు చల్లపల్లి లోని వారి కోటకు వచ్చి కొన్నాళ్ళు ఇక్కడ ఉండేవారని తెలిపారు. చల్లపల్లి రాజా వారి వంశం జమిందారి వ్యవస్థలో ప్రజలకు అన్ని విధాలా మంచి చేసి ఆదుకొన్న గొప్ప చరిత్ర కలిగిన వంశం అని పేర్కొన్నారు. అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతవాసులకే గాక, కృష్ణాజిల్లాకే తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## రెండు బైకులు ఢీ

**జగ్గయ్యపేట,జూన్ 7,మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం ముక్త్యాల రోడ్డు లో గల మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ వద్ద శనివారం ఎదురు ఎదురుగా స్పీడ్‌గా ఉన్న బైక్ గుద్దుకోవడంతో ప్రమాదం జరిగి తీవ్ర గాయాల పాలైయ్యారు. సమాచారం తెలుసుకున్న జగ్గయ్యపేట పోలీసు యస్ఐ జి రాజు హుటాహు టిన వచ్చి క్షతగాత్రులను,108 అందుబాటులో లేకపోవడంతో కెసిపి సిమెంట్ అంబులెన్స్ ని పిలిపించి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. ప్రమాదానికి కారణాలను పరిశీలించిన యస్ఐ జి రాజు తారు రోడ్డు పై ఉన్న గ్రావెల్ ని ఇసుకను తొలగించాలని ఆర్ అండ్ బి డిఇ కి ఫోన్ ద్వారా తెలియజేసారు. స్పందించిన ఆర్ అండ్ బి డిఇ సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తామని ఫోన్ ద్వారా తెలియజేసినట్లు యస్.ఐ జి రాజు తెలియజేశారు.

# తల్లి లైసెన్స్.. అమ్మ హెల్మెట్.. ట్రాఫిక్ రూల్స్ మీకోసమే మా కోసం కాదు..

**జగ్గయ్యపేట జూన్ 7 మేజర్ న్యూస్ :** తల్లి లైసెన్స్ అమ్మ హెల్మెంట్ ట్రాఫిక్ రూల్స్ మీకోసమే మా కోసం కాదు ప్రమాదాలు ఎప్పుడూ మనకి చెప్పి రావు మన డ్రైవింగ్ మీద మనకు నమ్మకం ఉండొచ్చు కానీ ఎదుటివారి డ్రైవింగ్లో తేడాలు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో విద్యావంతులు మీరే అర్థం చేసుకోవాలి అని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో హెల్మెట్ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న కాలేజీ విద్యార్థినులను ఆపి ప్రమాదాల పట్ల అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులను ఆపి వారికి ప్రమాదాల గురించి దానివలన ఎదుర్కొనే సమస్యల గురించి వివరించడం జరిగింది. అలాగే వారిని మీరు ఖరీదైన బైకు ఖరీదైన సెల్ఫోన్ దానికి పౌచు కొనుక్కొని భద్రపరుచుకుంటున్నారు కానీ మిమ్మల్ని మీరు భద్రపరుచుకోవడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారు అని వారిని ప్రశ్నించారు అందుకు వారు వెంటనే స్పందించి తప్పకుండా హెల్మెట్, లైసెన్స్, అలాగే ట్రాఫిక్ రూల్ ను బాధ్యతగా తీసుకొని తప్పకుండా పాటిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇది




గమనిస్తున్న చుట్టుపక్కల వాహనదారులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ నిబంధనలపై ఇచ్చిన అవగాహనపై వారు మెచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ కాస్యం విగ్రహ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట ముఖద్వారం లో ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమించుకొని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశంలో చత్రపతి శివాజీ కాస్యం విగ్రహం ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని పట్టణానికి చెందిన డి జాన్ పాల్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే జగ్గయ్యపేట కోర్టులో పి ఎల్ సి లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండు టన్నుల బరువు కలిగిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని నిత్యం వాహనాలతో రద్దీగా ఉండి ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఈ ప్రదేశంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వలన భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఈ విగ్రహాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణానికి



కొంతమంది వ్యక్తులు సొంత ప్రయోజనాల కోసం అధిక మొత్తంలో నిధులను సేకరించటం జరిగిందని అలాగే మున్సిపల్ శాఖ, ట్రాఫిక్,ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారుల అనుమతులు లేకుండానే ప్రభుత్వ, ప్రజా స్థలాన్ని ఆక్రమించి ఈ విగ్రహ నిర్మాణం చేయటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని కనుక ఉన్నతాధికారులు ఈ విగ్రహం నిర్మాణ కమిటీ, విధులను నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వ అధికారులపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాన్ పాల్ కోరారు.

## లక్ష్మీనారాయణ సతీమణికి నివాళులర్పించిన కైలే



**పామర్రు జూన్ 7 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జొన్న లక్ష్మీనారాయణ సతీమణి స్వర్గస్తులు కాగా మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రుక్మిణి దేవి జన్మదిన వేడుక సందర్భంగా మజ్జిగ పంపిణీ

**కోడూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రధాన సెంటర్లో కాగితాల రుక్మిణీదేవి జన్మదిన పురస్కరించుకుని వారి తండ్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ కాగితాల సుదర్శన్ రావు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్న కాల సమయంలో ప్రజలు దాహార్తిని తీర్చుటకై ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ శ్రీను కడవకల్లు శివ సహారా బుజ్జి కోడూరు సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాడంకి స్మశాన వాటిక అభివృద్ధికి సహకరిస్తా..



**పమిడిముక్కల జూన్ 7 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడంకిలో గ్రామస్తులు స్వయంగా అభివృద్ధి పరచుకుంటున్న స్మశాన వాటికను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్మశానంలో ఉన్న పరిస్థితులను చూసి గ్రామస్తుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2018 సంవత్సరంలో గ్రామస్తులు స్మశానాన్ని మెరక చేసి అభివృద్ధి పరచుకున్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో చెట్లు పెరిగి అడవిలా తయారైంది. దీంతో గ్రామస్తులు స్వయంగా నిధులు సమకూర్చుకుని ప్రొక్లేన్ లతో పరిశుభ్రపరచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో స్మశాన వాటికను పరిశీలించిన ఎమ్మెల్యే స్మశాన వాటిక రహదారి అభివృద్ధికి, అలాగే స్మశాన వాటికలో ప్లాట్ ఫారం షెడ్ నిర్మాణాల కొరకు ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జక్కా శ్రీనివాసరావు, ఉమ్మడిశెట్టి సురేష్, యలమంచి వెంకటేశ్వరరావు, నంద్యాల వెంకటేశ్వరరావు, కూచిపూడి కిషోర్, సువర్ణగంటి గంగాధరరావు, నంద్యాల తాతయ్య, టివిఎల్ పురుషోత్తమరావు, రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని స్మశాన వాటిక దుస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు ఎమ్మెల్యే కుమార్ రాజాను కలిసి తమ సమస్యల గూర్చి చర్చించారు.

# యోగాభ్యాసంతో మానసిక వికాసం






(మొదటిపేజీ తరువాయి)

ఇందులో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాల్లో ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 8వ తేదీ ఆదివారం కృష్ణానదీ తీరంలోని బెరం పార్కులో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. యోగా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

**బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో 18వ రోజు కార్యక్రమం:**

జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాసనాలను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. విజయవాడలోని బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజు యోగాసనాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యోగా ఔత్సాహికులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అర్బన్ పీహెచ్‌సీల వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డా. ఎన్‌టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డా. జె.సుమన్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, శిరీష తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా సత్సంగ ఆలయ నూతన ధర్మకర్త ప్రమాణస్వీకారం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం భావదేవరపల్లి గ్రామస్తులు తుటారం చక్రవర్తి ఆహ్వానం మేరకు గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర దత్తాత్రేయ సమేత శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా సత్సంగ సమాధిలో ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా నూతన ధర్మకర్త చక్రవర్తి ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు. ఆయనతో పాటు అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట రామ్ (రాజా), అవనిగడ్డ డి.ఎస్.పి తాళ్లూరి విద్యా శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఘన స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి





గౌరవ అతిథులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికిపాటి శివశంకర్, కృష్ణా జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బోలియాశెట్టి శ్రీకాంత్, గుడివాడ నియోజకవర్గ నాయకులు సందు పవన్, పెడన నియోజకవర్గ నాయకులు దాసరి సత్యనారాయణ, కైకలూరు నియోజకవర్గ నాయకులు నల్లగోపులు చలపతి, కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కొదమల గంగాధర్, పేర్ని జగన్, గ్రామ సర్పంచ్. మండలి ఉదయ భాస్కర్, జనసేన పార్టీ నాయకులు.. మండలి నరేష్, కుంట గోపీనాథ్, దాసరి బాలాజీ, తమ్మిశెట్టి విజయ్, భీమన వెంకట్,గరికిపాటి బాలాజీ. గరికిపాటి సుబ్రహ్మణ్యం. పురుమా మహేష్. గంధం ఆంజనేయులు స్థానిక నాయకులు. కార్యకర్తలు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

## త్యాగానికి ప్రతిక బక్రీద్ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూన్ 06 :** త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వేనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు. సమిష్టి ప్రయోజనాల కోసం వ్యక్తిగత స్వార్ధాన్ని, వీడి త్యాగాలకు సిద్దపడినప్పుడే సమాజ హితం సాధ్యామవుతుందని, త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్ధకత అనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వ మానవాళికి అందిస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తున్నదని అన్నారు. భక్తి భావానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను ముస్లిం సోదరులందరూ భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షిస్తూ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అభిలషించారు

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ : కోగంటి



**కంచికచర్ల జూన్ 7 మేజర్ న్యూస్ :** త్యాగానికి ప్రతీక బక్రీద్ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్థానిక ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు అన్నారు. బక్రీద్ సందర్భంగా కంచికచర్ల మండల ముస్లిం సోదరులకు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు 'ఈద్ ముబారక్'. త్యాగ బుద్ధిని, నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియ జేస్తోంది అని కోగంటి బాబు తెలిపారు. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవ భక్తులుగా చెప్పవచ్చు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని ఆయన ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు.

## నేడు శిఖర, శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహ ప్రతిష్ట



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల లో నేడు శ్రీకర శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహ ప్రతిష్ట జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. శ్రీకృష్ణ ద్వారకా ఆలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 2 వ రోజైన శనివారం ఉదయం 8:15 ని"కు జొన్నలగడ్డ వెంకటేష్ దంపతులు రుత్వికుల పర్యవేక్షణలో హోమగుండం దగ్గర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రుత్వికుల పర్యవేక్షణలో ప్రధాన కుంభ అవగాహన శాంతి కలశ స్థాపన, ధాన్యాధివాసం సయాదివాసం, పుష్పాదివాసం, పంచసూక్తి హోమము, సుదర్శన హోమం, హారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.

### ఈదురు గాలులు, ఉరుములు పిడుగు పాటులపై

## అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం....

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో తుపాను, ఈదురు గాలుల ప్రభావంతో వర్షాలుపడే అవకాశముందన్న వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు. తుఫాను ప్రభావంతో ఉరుములు పిడుగులతో వర్షాలు కురిసే అవకాశముందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో తలెత్తే పరిణామాలను ముందస్తు ప్రణాళికతో సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఎటువంటి ప్రాణ, పశునష్టం, పంట నష్టం జరక్కుండా పటిష్టమైన చర్యలతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈదురు గాలుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ముందుగానే అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉత్పన్నమైతే ఏ సమయంలోనైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు.




# ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే....**

**ఆసుపత్రిలోని రికార్డులు పరిశీలించి, రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము**

**ప్రభుత్వాసుపత్రిలో.... పూర్తిస్థాయిలో వైద్యులు, టెక్నీషియన్లు అందుబాటులో ఉండేలా చర్యలు**

**సేవా దృక్పథంతో వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి....**

**నందివాడ, మేజర్ న్యూస్:** ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే రాము శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు... నేరుగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన విభాగాలకు వెళ్లిన ఎమ్మెల్యే రికార్డులను తనిఖీ చేసి, ఓపి, మందుల పంపిణీ విభాగాల్లో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. వేగవంతంగా టోకెన్ల జారీ, మందుల పంపిణీ ప్రక్రియ జరగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో వైద్యులు అందిస్తున్న చికిత్సలు పరిశీలించి, చికిత్సలు పొందుతున్న రోగులు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి, చికిత్సలు ఎలా అందిస్తున్నారో వారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ల్యాబుల్లో ఉన్న వసతులు, అందుబాటులో ఉన్న సాంకేతిక యంత్రాల పనితీరును పరిశీలించి... సరిపడ టెక్నీషియన్లు లేకపోవడానికి గుర్తించారు. సమస్యను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని, అన్ని అందుబాటులో ఉన్న సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో లేకపోతే ఊరుకునేది లేదని వైద్య అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది కొరత వివరాలను లిఖితపూర్వకంగా తన దృష్టికి తీసుకువస్తే ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు. అటెండెన్స్ రిజిస్టర్లో కొందరు ఉద్యోగుల పేర్ల ముందు ఖాళీలు ఉండడాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము అధికారులను ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో రిజిస్టర్లో ఖాళీగా ఉన్న తేదీలను మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. అత్యాధునిక యంత్ర పరిజ్ఞానం గుడివాడ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, టెక్నీషియన్ల కొరతతో ప్రజలకు అనేక సేవలు అందడం లేదన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా ఆస్పత్రిలోని వైద్యులు, ఇతర ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఆస్పత్రిలో సమస్యలు తలెత్తితే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులకు ఎమ్మెల్యే రాము తెలిపారు. తనిఖీల ప్రక్రియలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్, సభ్యులు దేవేంద్రుడు, నాగరాజు,సిఎస్ఆర్ఎంఓ కృష్ణ దొర, తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్ - 2025 భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నాలుగు రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలోని మంగినపూడి సముద్రతీరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతున్న బీచ్ ఫెస్టివల్ - 2025 వేడుకల ఏర్పాట్లను, భద్రత చర్యలను, బందోబస్తు విధులను జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, స్వయంగా పరిశీలించారు.ఎక్కడికి అక్కడ ట్రాఫిక్ పాయింట్లను సందర్శించి విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రతి వాహనదారుల పట్ల మర్యాదపూర్వకంగా మెలుగుతూ, వాహనలకు వారికి కేటాయించిన స్థలాలలో పార్కింగ్ చేసుకునేలా చూడాలని తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ల వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతర అప్రమత్తంగా ఉండాలని, వాహనాలు మళ్లింపు సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. విఐపి,వీఐపీ,వివిధ రంగాలలో ప్రముఖులయిన వారు వచ్చే సమయంలో వారి వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.సముద్రతీరం వెంబడి నీళ్లల్లో ఎవరు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా విధుల్లో ఉన్న ఎన్ డీ ఆర్ ఎఫ్, ఎస్ డీ ఆర్ ఎఫ్,సిబ్బంది,గజ ఈతగాళ్ల తో మాట్లాడి అక్కడ పరిస్థితులను గూర్చి తెలుసుకున్నారు. అనుకోని ప్రమాదం జరిగితే ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారు అనేది వివరంగా తెలుసుకొని నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.బీచ్ ఫెస్టివల్ కార్యక్రమానికి వచ్చే వాహనాలను ఆపి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, తద్వారా జరిగే ప్రమాదాలను అరికడదామని వాహన చోదకులకు తెలియజేశారు. సాగర తీరానికి విచ్చేసిన సందర్శకులతో సరదాగా ముచ్చటించి, వారు ఏ ప్రాంతాల నుండి వచ్చినది బీచ్ ఫెస్టివల్ భద్రత ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నది అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా పృధ్విరాజ్ చౌహాన్ జయంతి వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అగ్నికులక్షత్రియుల ఖ్యాతిని, కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలలా చాటి, చరిత్రలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహా వీరుడు అగ్నికులక్షత్రియ హిందూ సామ్రాట్ పృధ్వి రాజ్ చౌహాన్ అని అగ్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ జాతీయ గౌరవ సలహాదారులు లంకే యుగంధర్ కీర్తించారు. స్థానిక అగ్నికులక్షత్రియ కమ్యూనిటీ హాలులో పృధ్వీరాజ్ చౌహాన్ 859 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందుత్వానికి ప్రాణం పోసిన క్షత్రియ దిగ్గజం 13 యేండ్లకే ఢిల్లీ సింహాసనాన్ని అధిష్టించిన మొట్ట మొదటి అగ్నికులక్షత్రియ చక్రవర్తి 12వ శతాబ్దంలో చిన్నరాజ్యాలను ఏకం చేసి ఉత్తరభారతదేశాన్ని పరిపాలించిన ఏకచక్రాధిపతి భారతదేశంపై 16 సార్లు దండెత్తి వచ్చిన మహ్మద్ ఘోరిని చిత్తు చేసి ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించిన మొట్టమొదటి అగ్నికులక్షత్రియ చక్రవర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కోలా వేంకటేశ్వరరావు, కోలా బాలాజీ, సైకం శ్రీనివాసరావు, మేడా నెలబాలుడు, కొక్కిలిగడ్డ నాంచారయ్య, మచ్చా వేంకటేశ్వరరావు, మైలా నాగేశ్వరరావు, ఒడుగు నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.





## విజయవంతంగా యోగాంధ్ర పోటీలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లో యోగాంధ్ర పోటీలు నియోజకవర్గ స్థాయిలో విజయవంతంగా నిర్వహించారని కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలు తెలిపారు. ఈ పోటీల ఫైనల్స్‌ను ఐ.వి. ప్యాలెస్ వేదికగా మూడు నియోజకవర్గాలైన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ స్థాయిలలో నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోటీలు వివిధ వయస్సు కేటగిరీల్లో జరిగాయని, విజేతలు తదుపరి మండల స్థాయిలో నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి వరుకు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన యువ యోగా సాధకులను గుర్తించి, వారి నైపుణ్యాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జోనల్ కమిషనర్లు కె ప్రభుదాస్, కె షమ్మీ, రమ్య కీర్తన, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## హరి సోదరికి మండలి వారి ఆశీస్సులు



**నాగాయలంక 7 మేజర్ న్యూస్ :** నాగాయలంకలో మండల జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి హరి సోదరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నూతన వధూవరులు వాసవి లక్ష్మి - సునంద కుమార్ లకు అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ఆశీస్సులు అందచేశారు. వారితో పాటు గన్నవరం, అవనిగడ్డ ఏఎంసీ చైర్మన్లు గరికపాటి శివశంకర్, కొల్లూరి వెంకటేశ్వరరావు, గుడివాడ నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు సందు పవన్, కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు చలపతి, పెడన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు దాసరి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కొడమల గంగాధర్, శీతాల రామకృష్ణ, వంగలపూడి రాము, తెలుగు యువత నాగాయలంక మండల అధ్యక్షులు మేడికొండ విజయ్, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆశీస్సులు అందచేశారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



**మొవ్వ (జూన్ 7) మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న ఉపాధి పనులను శనివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిశీలించి పనుల వేతనాలు సకాలంలో అందుతున్నది లేనిది ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులు ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధం చేశాయని తదనుగుణంగా అధికారులు ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించాలని అధికారులకు సూచించారు. అలాగే చేసిన పనులకు సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుమార్ రాజా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి పలువురు అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999